# పత్రికా ప్రకటన

**తేది:16.11.2022**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా డా.ఎం.ప్రసాద్ నాయక్ ఆధ్వర్యంలో "భగవాన్ బిర్సా ముండా" జనజియా గౌరవ్ దివాస్ కార్యక్రమాన్ని వర్శిటీ ఎమెనో భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్శిటీ వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ తుమ్మల రామకృష్ణ గారు ప్రసంగిస్తూ... ఆధునిక భారతదేశ చరిత్రను గమనిస్తే భారతీయులకు ఆంగ్లేయుల నుండి అంత సులభంగా స్వాతంత్ర్యం దక్కలేదన్నారు. 300 సంవత్సరాల పాటు ఈ దేశంలోని ప్రతి ఒక్కరూ పీడించబడ్డారన్నారు. కుల, మత, రాజకీయాలు అన్నీ ఆ ప్రభావానికి లోనయ్యాయన్నారు. అందులో అడవుల్లోని గిరిజనులు కూడాలేకపోలేదని, ఝార్ఖండ్ అటవీ ప్రాంతంలో ముండా గిరిజన తెగలో జన్మించిన బిర్సా ముండా, ఆంగ్లేయుల కాలంలో జరిగిన మిలీనిరియస్ ఉద్యమానికి సారధ్యం వహించారన్నారు. తద్వారా భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఓ ప్రముఖ పాత్రను పోషించారన్నారు. బ్రిటీషర్స్‌కి వ్యతిరేఖంగా, అటవీ చట్టాలకు అండగా మారి ఆంగ్లేయుల గుండెల్లో సింహస్వప్నం అయ్యారన్నారు. ఆఖరికి అతి చిన్న వయసులోనే తన ఆశయ సాధనలో ప్రాణాలు వదిలాడన్నారు.

ద్రావిడ విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య అనురాధ గారు మాట్లాడుతూ.. బిర్సా ముండా స్వాతంత్ర్య పోరాట చరిత్రలో జర్మన్ మిషనరీ యొక్క మత మార్పిడిలను తీవ్రంతా వ్యతిరేకించారన్నారు. 1897లో బ్రిటీషర్స్ యొక్క అటవీ చట్టాన్ని వ్యతిరేకించి పోరాటం జరిపారన్నారు. ఈ ఉద్యమానికి 'ఉల్–గులాన' అని పేరని.. బిర్సా ముండా 1900లో బ్రిటీషర్స్ కారణంగా మృత్యువాతపడ్డారన్నారు. స్వాతంత్ర్య చరిత్ర పుటల్లో గుర్తించనిగొప్ప యోదునిగా నిలిచిపోయారన్నారు.

ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ... బ్రిటీషు వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారతీయ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న యోధునిగా బిర్సా ముండా పేరును అత్యంత గౌరవంతో ప్రస్తావిస్తారన్నారు. కనీసం పాతికేళ్ళు కూడా దాటకుండానే ఇవన్నీ సాధించడం వల్ల ఈయన ఘనత మరింత ఉత్కృష్టమైనదని అన్నారు.

చరిత్ర శాఖ ప్రొఫెసర్ అరవింద్ గారు మాట్లాడుతూ.. బిర్సా ముండా చరిత్రను స్వాతంత్ర్య ఉద్యమంలో చిరస్థాయిగా గుర్తుంచుకోవాలన్నారు. బిర్సా ముండా యొక్క గుర్తుగా బారత పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఆయన చిత్రపటం ఉందని, భారతదేశ చరిత్రలో ఓ గిరిజన నాయకుడి పోటో అక్కడ ఉండటం గొప్ప విషయం అని గుర్తుచేశారు. అంతేకాకుండా రంచీలోని విమానాశ్రయానికి 'బిర్సా ముండా' పేరు పెట్టడం జరిగిందని ప్రస్తావించారు.

ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**






శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి

